# Vice-Chancellor's New Year Message

ద్రావిడ విశ్వవిద్యాలయం ఏ ఆశయాలకైతే స్థాపించబడిందో, ఆ ఆశయ సాధన దిశగా వివిధ ద్రావిడ భాషల రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ ఈ ద్రావిడ భాషలు, సంస్కృతి, ఆచార వ్యవహారాల సర్వతోముఖాభవృద్ధికి వివిధ ప్రయత్నాలను అధ్యాపకుల, పరిశోధనా విధార్థుల, విధార్థుల మరియు భోధనేతర సిబ్బందిని భాగస్వాములను చేసేదిశగా విశ్వవిద్యాలయం అడుగులు వేస్తుందని ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి, ఆచార్య జి. లోకనాథరెడ్డిగారు ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని తెలిపారు.

తమ విద్యార్థులే రాబోయే తరాలకు ప్రతినిధులన్న విషయాన్ని గుర్తించి ద్రావిడవిశ్వవిద్యాలయం, చుట్టుపట్ల ఉన్న గ్రామీణ యువతను ఒక ఉన్నత జీవితాశయాలుగల భవితగా తీర్చిదిద్దటానికి తనవంతు ప్రయత్నాన్ని చేస్తోంది అన్నారు. అందులో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్నత విద్యకు పెద్ద పీట వేస్తున్న, " ఉచ్ఛ భారత్ అభియాన్", "మహాత్మాగాంధి నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ " కేంద్ర పథకాలలో భాగంగా ద్రావిడ విశ్వవిద్యాలయం కొన్ని వినూత్న అంశాలను కలుపుకొని, పాఠ్యపథకాలలో మార్పులు చేసుకుంది. ఆమార్పు ఇక్కడి యువతకు అనేకావకాశాలను సృష్టించే దిశగా ఉండాలన్న ఉద్దేశంతో ఈ చుట్టుపక్కల ఎక్కడా లేని విధంగా, ఈ పరిస్థితులకూ, స్థితిగతులకూ తగినట్లుగా ఇంజినీరింగ్; ఫార్మసీ; వ్యవసాయ, పశుపోషణ రంగాలు; దివ్యాంగుల అధ్యయనం మరియు పునరావాస శాస్త్రం, సమగ్ర గ్రామీణాభివృద్ధి - లకు తగిన కొత్త విభాగాలను విశ్వవిద్యాలయంలో నెలకొల్పాలని ప్రయత్నిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరచిన "దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన" ను ద్రావిడవిశ్వవిద్యాలయం నిర్వహిస్తున్నది తెలిసిందే! విద్యార్థులను తీర్చిదిద్దే అధ్యాపకుల ప్రగతికి తగిన వసతులను సమకూర్చడం తమ విధిగా భావిస్తున్న ఉపకులపతి, ప్రస్తుతం ఆ దిశలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని చేతిలో చేయిగా అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్నారు. ఈ ఆంగ్ల నూతన సంవత్సర ఆరంభంలో తమ శుభాకాంక్షలను అందిస్తూ, " కష్టే ఫలీ" అన్న ఆర్యోక్తిని గుర్తు చేస్తూ, ఇష్టంగా కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదనీ, ఈ విశ్వవిద్యాలయం చేపడుతున్న ప్రతి కొత్త పథకాన్ని తమ అభివృద్ధికి అంది పుచ్చుకొని కన్నవారికి, చదువు చెప్పినవారికి, రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలకు గర్వకారణంగా అత్యున్నత స్థానాలకు చేరుకోవాలని కోరుతూ....
నూతన సంవత్సర శుభాకాంక్షలతో.....

ఆచార్య జి. లోకనాథరెడ్డి,
ఉపకులపతి
ద్రావిడ విశ్వవిద్యాలయం